నల్లగొండ
వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 14, నవంబర్ 2023 16 పేజీలు



## ఆనందోత్సవాలతో దీపావళి సంబరాలు

దీపాల శోభను సంతరించుకున్న ఊరువాడ

బాణాసంచా కాల్చిన పిల్లలు, పెద్దలు



8లో...



## నియమావళి ఉల్లంఘిస్తే

# చట్టపరమైన చర్యలు

- కులం, మతం పేరుతో రెచ్చగొడితే నేరం
- చట్టం 1951 ప్రకారం శిక్షలు

ప్రభాతవార్త సూర్యాపేట : భారత రాజ్యాంగం ప్రకారం భారత ఎన్నికల సంఘం స్వతంత్ర ప్రతిపత్తిని కలిగి ఉంది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి స్వంత్రంత నిర్ణయాలు తీసుకుని పటిష్టంగా అమలు చేస్తుంది. భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం ప్రజాస్వామ్య విజయం పారదర్శక ఎన్నికల నిర్వహణపై ఆధారపడి ఉంటుంది. ఈ నేపథ్యంలోనే ప్రతి ఐదు సంవత్సరాల ఒకసారి భారత ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహిస్తుంది. పక్కడ్బందీగా ఎన్నికల నిర్వహణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు మొదలుకుని అధికారులు, ఉద్యోగులు ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాల్సిందే. లేని పక్షంలో ప్రజా ప్రాతనిధ్య చట్టం 1951 ప్రకారం శిక్ష, జరిమానా విధించేందుకు ఎన్నికల కమీషన్ నిర్ణయించిన సంగతి తెలిసిందే.

వివరాలు 2 పేజీలో...

## సోషల్ మీడియా సందు అనుచిత వ్యాఖ్యలు, అనుచిత పోస్టింగ్‌లు చేసిన వారిపై కేసులు

ఎస్పీ రాహుల్‌హెగ్డే



8లో...

## ఎన్నికల విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి



8లో...

## పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి:

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్



4లో...

ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ: ఎన్నికల విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఉదయాధిత్య భవన్‌లో ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్ ఆఫీసర్లు చాలా జాగ్రత్తగా తమ బాధ్యతలు నిర్వహించాలని ఆయన తెలిపారు.

## చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉండాలి

పోలీస్ అబ్జర్వర్ విపుల కుమార్




8లో...

## నియమావళీ ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు

మొదటి పేజీ తరువాయి

కులం, మతం, వర్గం, తెగ, బాషా పరంగా రెచ్చగొట్టవద్దు. శత్రువుత్వాని పెంచితే ప్రజా ప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికల నియమావళీని ఉల్లంఘించినట్లు అవుతుంది. నిబంధనలు ఉల్లంఘిస్తే జైళ్ల శిక్షతో పాటు జరిమానా కూడా విధిసా్తరు. అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇతర పార్టీలకు చెందిన అభ్యర్ధి సమావేశాలు, బహిరంగ సభల వద్ద గొడవలు చేసిన అభ్యంతరకరంగా ప్రవర్తించిన నియమావళిని ఉల్లంఘించినట్లు అవుతుంది. ప్రజా ప్రాతినిధ్య చట్టం ప్రకారం జైళ్ల శిక్ష, జరిమానా విధించే అవకాశం ఉన్నాయి. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఓటర్లను పోలింగ్ స్టేషన్‌కు తీసుకరావడం, తిరిగి పంపించేందుకు ఏలాంటి వాహనాలను ఏర్పాటు చేసిన నేరంగానే పరిగణిస్తారు. ఇందులో భాగంగా ప్రజా ప్రాతినిధ్య చట్టం జైలుశిక్ష, జరిమానా విధిస్తారు. అధికారులు, ఉద్యోగులు కూడా ఎన్నికల నియమ నిబంధనలను, విధులను ఉపేక్షించవద్దు. ఉల్లంఘిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం విధించే శిక్షను అనుభవించాల్సి ఉంటుంది. ప్రభుత్వ సర్వీసుల్లో ఉన్న వ్యక్తులు ఎన్నికల, పోలింగ్, కౌంటింగ్ ఎజెంట్‌లుగా వ్యవహరిస్తే నియమావళీ ఉల్లంఘన కిందకే వస్తారు. చట్టం ప్రకారం జైలుశిక్ష, జరిమానా విధిస్తారు. ఇదిలా ఉండగా ఎన్నికల పోలింగ్‌కు 48గంటల ముందు నుంచి బహిరంగ సభలు, ప్రచారాలు నిర్వహించవద్దు.

ప్రసార సాధనాల ద్వారా ప్రచారం చేయించవద్దు. ఏలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు ప్రచారం నిమిత్తం చేపట్టిన ఎన్నికల నియమావళీ ఉల్్లంఘన కిందకే వస్తుంది. ఎన్నికల ప్రక్రియలో పాల్గొనే అధికారులు, సిబ్బంది పోలింగ్‌కు సంబందించి విషయాలను ఎంతో గోప్యంగా ఉంచాలి. ఉల్లంఘిస్తే చట్టం పరంగా చర్యలు తీసుకుంటారు. ఇదిలా ఉండగా ఇప్పటికే ఎన్నికలను పక్పడ్భందీగా నిర్వహించేందుకు ఒకవైపు పోలీస్ అధికారులు, మరోవైపు ఎన్నికల అధికారులు గట్టినిఘా ఉంచారు. తనిఖీలు ముమ్మరం చేశారు. ఇప్పటికే వాహనాల తనిఖీల్లో నగదు, బంగారం, తదితర విలువైన వస్తువులను స్వాధీనపర్చుకుని సీజ్ చేసిన సంగతి తెలిసిందే. జిల్లా, అంతర్‌జిల్లా సరిహద్దుల వద్ద గట్టి నిఘా ఏర్పాటు చేశారు. అధికారులు, పోలీస్, టాస్ ్కఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి నిఘా పటిష్టం చేశారు. ఎప్పటికప్పుడూ అధికారులు తనిఖీలను పర్యవేక్షిస్తున్నారు. డిజిటల్ లావాదేవీలపై నిఘా ఉంచిన సంగతి తెలిసిందే. రూ.50వేలకు మించి నగదు తరలిస్తే ఏలాంటి ఆధారాలు చూపకపోతే పోలీసులు, అధికారులు సీజ్ చేస్తున్నారు. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఎని ్నకలను పక్పడ్భందీగా నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలను తీసుకుంటుంది.

# భర్తను కడతేర్చిన భార్య

### తీగతో గొంతు నులిమి చంపిన వైనం

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** భార్య చేతిలో భర్త హతం అయిన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కోదాడ రూరల్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మున్సిపాలిటీ పరిధిలోని కొమరబండ గ్రామానికి చెందిన కామల్ల పుల్లయ్య (45) మృతిచెందాడు .భర్త రోజు తాగొచ్చి అనుమానిస్తూ ఉండడంతో భర్తను చంపాలని ఆదిలక్ష్మి నిర్ణయించుకుంది. సన్నటి తీగతో గొంతు నులిమి చంపింది. ఎవరికి అనుమానం రాకుండా శనివారం అంత్యక్రియలు నిర్వహిద్దామని శవానికి స్నానం చేపిస్తున్న క్రమంలో గొంతుకు గాయాలు ఉండడంతో వెంటనే బంధువులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు తమదైన శైలిలో విచారణ చేయడంతో అసలు నిజం బయటపడింది. మృతుని సోదరుడు వినోద్‌కుమార్ ఫిర్యాదు మేరకు గ్రామీణ సీఐ రామకృష్ణారెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# కేసిఆర్ నాయకత్వంలో అన్ని రంగాల్లో అభివృద్ధి

### - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:

రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసిఆర్ నాయకత్వంలో పాలకుర్తి నియోజకవర్గంను అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందంజ వేసిందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభిశృద్ధి గ్రామీణ నీటి పారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. తొర్రూరులో జరుగబోయే భారీ బహిరంగ సభకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇతర పార్టీల ముఖ్య నేతలు హాజరు కానున్నందున పెద్ద ఎత్తును సభకు



తరలించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పాలకుర్తి, దేవురుప్పుల మండల పార్టీ కార్యాల యంలో పార్టీ నాయకులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ గెలుపు నల్లేరుపై నడకేనని అన్నారు. తాను కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించడం జరిగింద ్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దోపిడి దొంగ

### వాహనాల తనిఖీల్లో

**చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త :** నిత ్యం గ్రామాల్లో గ్యాస్ స్టౌవ్ రిపేరు చేసుకుంటూ జీవనం సాగించే సిరిగిరి సాయిబాబా అలియాస్ సాయికుమార్(33) గత కొంత కాలంగా తాళం వేసిన ఇండ్లను టార్కెట్ చేస్తూ ఇంట్లో ఉన్న విలువైన బంగారు, వెడి అభరణాలను అపహారించుకెళ్తునా ్నడు. సోమవారం ఉదయం వలిగొండ క్రాస్ రోడ్డులో వాహనాలను తనిఖీ చేస్తున్న సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న సాయికుమార్‌ను ఎస్ఐ యాదగిరి తన పోలీసు సిబ ్బందితో కలిసి అదుపులోకి విచారించగా చేసిన దొంగ తపాలను ఒప్పుకున్నాడని సిఐ దేవేందర్ తెలిపారు. సిఐ వివరించిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలంలోని పోతాయిపగడ్డకు చెందిన సాయికుమార్ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ జీవనం సాగించేవాడు. పెళ్లి చేసుకుని ఇద్దరు పిల్లలు పుట్టిన తరా ్వత కిడ్నీ వ్యాధితో బాదపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం పెద్ద మొత్తంలో డబ్బు అయ్యిందని, దీంతో ఆర్థిక పరిస్థితి కుంటు పడటం, రోజు రోజుకు పనిచేయలేకపోవడం, కుటుంబ పోషణ భారంగా మారింది. దొంగతనాలను చేసి డబ్బు సంపాదించాలన్న దురాలోచనతో సులువుగా దొంగతనాలు చేసి డబ్బు సంపాదించాలని మొదులు పెట్టారు. 2010 నుంచి 2023 వరకు జనగాం, సూర్యాపేట, నల్లగొండ, నేరేడుచర్ల, సిద్దపేట, కోరుట్ల, పాలకుర్తి, చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పలు దొంగ తనాలకు పాల్పడి అరెస్టు అయిన జైలుకు వెళ్లివచ్చాడన్నారు. ఇతను దేవరకొండలో దొంగిలించిన మొఓటార్ సైకిల్‌పై తిరుగుతూ సోమవారం ఉదయం చౌటుప్పల్‌లో వలిగొండ క్రాస్ రోడ్డులో దొంగిలించిన సొమ్ములో అమ్ముకోంగా మిగిలిన మిగతా బంగారం, వెండి నగలను హైద్రాబాద్‌కు వెళ్లి ఎవ్వరికైనా అమ్ముకునేందుకు వెల్తున్న సమయంలో పోలీసుల వాహనాల తణికీల్లో పట్టుబడినట్లు ఆయన తెలిపారు. అతడి వద్ద నుంచి దేవరకొండలో దొంగిలించిన యూనికాన్ బైక్, 10 తులాల వెండి పట్టీలు, 22 తులాల బంగారు చైన్లు, ఒక తులం బంగారు చైన్, తులం బంగారు చైన్, నాలుగు గ్రాముల నాలుగు బంగారు చెవి రింగులు, మూడు గ్రాముల బంగారం, పది తులాల వెండి పట్ాలు, రెండు గ్రాముల బంగారు చెవి దిద్దులు, రెండు గ్రాముల బంగారు లక్ష్మీదేవి బిల్లా, పది తులాల వెడి నగలు, పావుతులం బంగారు చెవి రింగులు, అరతులం బంగారు రింగు, ఇరవై తులాల వెండి పట్టాలు, ఏడు తులాల వెండి కడియాలు, ఒక బ్రాస్ లేట్, తులం బంగారు చైన్, పావుతులం బంగారు పుసె్త, ఐదు తులాల వెండి పట్టాలు మొత్తం వెరసి రూ.5,50,100లను నగలను స్వాదీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు.

# రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకు రావాలి

### -కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు
### -జిల్లా వ్యాప్తంగా 168 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు
### -జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.వెంకటేశ్వర్లు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి

రైతులు నాణ్యమైన వరి ధాన్యాన్ని వరి కొను గోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. జయశంకర్ భూపా లపల్లి జిల్లా రేగొండ మండలం రూపురెడ్డిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు.



ఈసందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. రైతులు పండించిన పంటను కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, జిల్లా వ్యాప్తంగా 168 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందనీ, అవసరం మేరకు మరిన్ని సెంటర్‌లను ఓపెన్ చేయుటకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రైతులు ఎఫ్క్యు నిబంధనల ప్రకారం నాణ్య మైన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రా లకు తీసుకు రావాలని 17శాతం తేమ ఉండేలా చూసు కోవాలని తాలు, రాళ్ళు, మట్టి గుల్లలు లేకుండా చూసు కోవాలని తెలిపారు. ఏ.గ్రేడ్ ధాన్యానికి రూ.2203/-, బి.గ్రేడ్ ధాన్యానికి రూ.2183/- ధర ప్రభుత్వం నిర్ణయించి ందని, రైతులు ఇట్టి అవకాశాన్ని సద్విని యోగం చేసు కోవాలని అదనపు కలెక్టర్ వెంక టేశ్వర్లు తెలిపారు. రైతులు ధాన్యాన్ని తీసుకు వచ్చే టప్పుడు వారివెంట పట్టా దారు పాసు పుస్తకాలు, ఆధార్ కార్డు తప్పనిసరి తీసుకు రావాలని అన్నారు. వరిధాన్యం కొనుగోలులో సెంటర్ నిర్వాహకులు ఎలాంటి అవక తవకలకు పాల్పడిన వారిపై తగు కఠిన చర్యలు తీసు కుంటామని తెలిపారు.

# నామినేషన్ల స్రూటి ప్రక్రియను పరిశీలించిన ఎస్.షణ్ముగ రాజన్

### సమస్యాత్మాక ప్రాంతాల్లో ఎన్నికలు సజావుగా జరగాలి
### రిటర్నింగ్ అధికారి రిజ్వాన్ బాషా షేక్

వరంగల్ ప్రతినిధి, నవంబర్ 13, ప్రభాతవార్త

గ్రేటర్ వరంగల్ మహానగరంలో ఎన్నికల సాధారణంగా పరిశీలకులు ఎస్. షణ్ముగ రాజన్ సోమవారం జిడబ్ల్యుఎంసిలోని వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి కొనసాగుతున్న నామినేషన్ల స్రూటీని ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి, జిడ్ల్యుఎంసి కమిషనర్ షేక్



రిజ్వాన్ బాషా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు నామినేషన్ల స్రూటీని నిర్వహిస్తున్నట్లు సాధారణ పరిశీలకులకు వివరించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులు మొత్తం 38 మంది కాగా దాఖలైన నామినేషన్లు మొత్తం 51గా అందులో సోమవారం రిటర్నింగ్ అధికారి నామినేషన్ల స్రూటి ప్రక్రియలో ఆమోదించిన నామినేషన్లు మొత్తం 31 తిరస్కరించబడిన నామినేషన్లు 06 గా అధికారులు తెలిపారు. అనంతరం వరంగల్ తూర్పు రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సందర్శించి ఆర్ఓ, కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా, ఎసిపి బోనాల కిషన్‌లతో సమావేశమై తూర్పు నియోజక వర్గంలోని సమస్యత్మాక పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ సజావుగా నిర్వహించేందుకు చేపడుతున్న పటిష్ట చర్యలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఆర్ఓ అనిస్‌ఉర్ రషీద్, అసిస్టెంట్ ఆర్ఓ ఇక్బాల్, ఎన్నికల పోలీసు పరిశీలకులు రాజేష్ కుమార్ వివిధ రాజకీయ పార్టీల నామిని ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

# తిరస్కరించిన జానారెడ్డి నామినేషన్

నాగార్జునసాగర్, నవంబర్ 13, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు జయవీర్‌రెడ్డి తరపున తండ్రి మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి కాంగ్రెస్ పార్టీ నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం నామినేషన్ పత్రాలు పరిశీలనలో భాగంగా నాగార్జునసాగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కుందూరు జైవీర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ బీఫాం ఇవ్వడంతో పార్టీ తరపున ఆయన అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నారు. కాబట్టి ఆయన బరిలో పార్టీ బిఫాం ఒక్కరిస్తే ఇస్తారు. నాగార్జునసాగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తరపున కుందూరు జైవీర్ రెడ్డిబరిలో నిలిచారు. కాబట్టి తనయుడు జైవీర్‌రెడ్డి తరపున మాజీ సిఎల్పీనేత జానారెడ్డి నామినేషన్ పార్టీ బిఫాం లేకపోవడం కారణంతో అధికారులు నామినేషన్ తిరస్కరించారు.

## శ్రీరామలింగేశ్వరస్వామి గుట్టపై అమావాస్య ప్రత్యేక పూజలు

చిట్యాల రూరల్,నవంబర్ 13, ప్రభాతవార్త:



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామ శివారులోని శ్రీరామ లింగేశ్వరస్వామి గుట్టపైన సోమవారం అమావాస్య ప్రత్యేక పూజలు పురస్కరించుకొని ఆ దేవస్థాన చైర్మన్ చెరుకు మధుసూదన్‌గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకుడు రాగిచేడు జయంత్‌కుమార్ ఆలయంలో శివుడికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు, నాయకులు స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి అర్చకుడు స్వామి వారి ఆశీర్వచనాలు , తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరక్టర్ కుంభం పద్మ భాషయ్య, మాజీ ఎంపిటిసి కోయగూర నర్సింహ్మానాయకులు, భక్తులు రత్నం నర్సింహ్మా, బొడిగె ప్రభాకర్, అంతటి అశోక్, బొడిగె సాయికుమార్‌గౌడ్, బొడిగె వెంకటేశం, వడ్డేపల్లి రమేష్, పంతంగి ప్రణయ్, గోపగోని వెంకటరమణ, సుజాత, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవిప్యాట్‌లపై అవగాహన కల్పించాలి: మేడి హరికృష్ణ

చిట్యాల రూరల్,నవంబర్ 13, ప్రభాతవార్త:

ఈనెల 30నజరిగే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈవీఎం, వీవీప్యాట్ల ద్వారా ఓటు వేయడంపై ఎన్నికల సంఘం అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా యువజన సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి మేడి హరికృష్ణ అన్నారు. ఈవీఎం, వీవీప్యాట్లపై గ్రామాల్లోని ఓటర్లకు అవగాహన కల్పించడంలో సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో ఓటింగ్ యంత్రాలపై అవగాహన కల్పిస్తే ప్రజలకు ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకోవడంతో పాటు ఓటు వృధాకాకుండా సరైన అభ్యర్థిని ఎన్నుకునే అవకాశం ఉంటుందని లేని పక్షంలో ఓట్లు దుర్వినియోగం అయ్యే అవకాశాలు ఉంటాయన్నారు.గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు ఓటుహక్కును వినియోగించుకునే విధానంపై అవగాహన కల్పించేందుకు అధికారులు కృషిచేయాలని హరికృష్ణ సోమవారం ఒక ప్రకటనలో కోరారు.

## చంద్రారెడ్డికి నివాళులు అర్పించిన రవీందర్ రెడ్డి

నార్కట్‌పల్లి, నవంబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని నెమ్మాని గ్రామానికి చెందిన ముదిరెడ్డి చంద్రారెడ్డి అకాల మరణం చెందగా మాజీ జడ్‌పిటిసి అలుగుబెల్లి రవీందర్ రెడ్డి ఆయన మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి పరామర్శించారు.ఆయన వెంట గ్రామ పెద్దలు అలుగుబెల్లి వెంకట్ రెడ్డి, ఏళ్ళ చలపతిరెడ్డి, వంగాల ఇంద్రారెడ్డి, మేకల వెంకట్ రెడ్డి, కర్నాటి వెంకన్న తదితరులు ఉన్నారు.

## జానపద కళ ప్రవీణతో సోం పెంటేష్‌కు ఘన సత్కారం

బీబీనగర్, నవంబర్ 13 ప్రభాతవార్త



గ్రామీణ జానపద కళ రంగాల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చిన ప్రముఖుల మన్ననలు పొందుతున్న వారిలో హైద్రాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర బాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సాహిత్య కళా పీఠం పదమూడవ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని జైనపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ జానపద కళాకారులు సోం పెంటేష్‌ను ఎంపిక చేసి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు డా॥కెవి.రమణాచారి చేతుల మీదుగా జానపద కళ్యా ప్రవీణ బిరుదు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు పత్తిపాక మోహన్, కుర్మిళ్ల నర్సింహగౌడ్, చిక్క రాందాస్, ఈటెల సమ్మన్న, పట్టాల అశోక్, చిక్క దేవదాసు, రవికిరణ్, బతుకమ్మ రాజశేఖర్ తదితరులున్నారు. ఈ సందర్భంగా సోం పెంటేష్ మాట్లాడుతూ తనకు జానపద కళా ప్రవీణ బిరుదుతో సత్కరించిన తెలుగు సాహిత్య కళా పీఠం సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## వెబర్ చైల్డ్ హోంలో ఘనంగా దీపావళి వేడుకలు

చౌటుప్పల్, నవంబర్ 13 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని వెబర్ చైల్డ్ హోంలో దీపావళి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. చౌటుప్పల్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ దేవేందర్ ఆశ్రమంలోని అనాధ చిన్నారులకు టపాకులు పంపిణీ చేసి వారితో కలిసి టపాసులు కాల్చి దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనాధ చిన్నారులతో కలిసి దీపావళి వేడుకలను జరుపుకోవడం తనకు ఎంతో సంతోషంగా ఉందని సిఐ దేవేందర్ తెలిపారు. తమ పాఠశాలలకు వచ్చి వేడుకలను జరుపుకోవడం పట్ల పాఠశాల నిర్వాహకుడు జె.కోటేశ్వర్‌రావు సిఐకి ధన్యవాదాలు తెలిపారు.

## మహిళా అనుమానస్పద మృతి

చిట్యాల రూరల్,నవంబర్ 13, ప్రభాతవార్త



ఓ మహిళా అనుమానస్పద స్థితిలో మృతి చెందిన ఘటన చిట్యాల మండల వనిపాకల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం వనిపాకల గ్రామానికి చెందిన వెలిజాల రమణ (50) తన భర్త భాస్కర్ గత పదిహేనేళ్ల క్రితమే మృతి చెందడంతో ఒంటరిగానే గ్రామంలోని తమ నివాసంలోనే ఉంటుంది. కాగా సోమవారం సాయంత్రం వరకు ఆమె ఇంటి నుండి బయటకు రాకపోవడంతో స్థానికులు వెళ్ళి పిలిచారు. అయినా పలుకకపోవడంతో తలుపులు తెరిచి చూడగా మంచంమీద పడి చనిపోయింది. దీంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో నార్కట్‌పల్లి సిఐ మహేష్, ఎస్ఐ రవి సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. నార్కట్‌పల్లి సిఐ మహేష్ సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి వివరాలను సేకరించారు. అనంతరం పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని నల్లగొండలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలికి వివాహితుడైన కుమారుడు, కుమార్తె ఉన్నారు. మహిళా ఒంటిపై గాయాలు ఉండటంతో మృతిపై అనుమానాలు ఉన్నట్లు మృతురాలి కుమారుడు భార్గవ్ ఫిర్యాదు మేరకు అనుమానస్పద మృతిగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసుకున్నట్లు ఎస్ఐ ఇరుగు రవి తెలిపారు.

## క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించిన స్పోర్ట్స్‌అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి

దేవరకొండ,13నవంబర్,ప్రభాతవార్త:



స్థానిక మిషన్ కాంపౌండ్‌నందు ఏఎఫ్‌సి రెస్టారెంట్‌ను , అదేవిధంగా చిన్నారులకు ఆహ్లాదకరంగా ఉండే బాక్స్ క్రికెట్ గ్రౌండ్‌ను స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్‌విటి సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగాలకోసం ఎదురు చూడకుండా స్వశక్తితో తమకు తామే ఏదో ఒక రంగంలో రాణించాలని అన్నారు.హోటల్ అభివృద్ధి చెందాలని కోరుకుంటూ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం క్రికెట్ గ్రౌండ్‌ను ప్రారంభించిన ఆయన చిన్నారులతో క్రికెట్ ఆడి ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ వేణు, సంపత్ రాజు ,ప్రసన్న, కౌన్సిలర్ తౌఫిక్, ఐజాక్,జాన్సన్, రాంబాబు, క్రీడాకారులు, కళాకారులు ,తదితరులు పాల్గొన్నారు.

## అండర్ -15 స్టేట్ లెవల్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైన స్రవంతి

పెద్దవూర, నవంబర్ 13 ప్రభాతవార్త:



ఈనెల 17వ తేదీ నుండి 27వ తేదీ వరకు వడోదర, బరోడా, డెహ్రా డూన్‌లో జరిగే అండర్-15 క్రికెట్ వన్డే టోర్నమెంట్‌కు పెద్దవూర మండల కేంద్రానికి చెందిన బొడ్డుపల్లి స్రవంతి ఎంపికైయ్యారు. అతిచిన్న వయస్సు లో ఇండియా ఉమెన్స్ క్రికెట్ టీం కి సెలక్ట్ కావడమే తన లక్ష్యమని స్రవ ంతి చెప్పిందని స్రవంతి తండ్రి బొడ్డుపల్లి శ్రీను తెలిపారు. అతి చిన్న వయస్సులో కష్టాలు అధిగమించి ముం దుకు సాగుతున్న క్రికెట్ ప్లేయర్ స్రవంతికి మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపారు.

## నరేంద్ర మోడీ ప్రభుత్వానికి మాదిగలు తగిన బుద్ధిచెప్పాలి

పెన్‌పహాడ్, నవంబర్ 13, ప్రభాతవార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీకి ఈ ఎన్నికల్లో మాదిగలు తగిన బుద్ధి చెప్పాలని టీఎంఆర్‌పిఎస్ ఉమ్మడి జిల్లా ఇంచార్జి కత్తి ఉపేందర్ అన్నారు. సోమవారం టీఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు పెన్‌పహాడ్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద మాట్లాడుతూ 2018 ఎన్నికల్లో మేము అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని చెప్పి మాదిగ మాదిగ ఉపకులాలను మోసం చేసి మళ్లీ రేపు జరగబోయే ఎన్నికల్లో మాదిగల ఓట్లను గంప గుత్తగా వేసుకొని మళ్లీ అధికారంలోకి రావడం కోసం బీజేపీ ప్రభుత్వం మళ్లీ రెండవసారి మాదిగలను మోసం చేయడానికి మందకృష్ణను అడ్డం పెట్టుకొని హైదరాబాద్‌లోని జరిగిన బహిరంగ సభలో వర్గీకరణ చేస్తామని హామీ ఎక్కడ కూడా ఇవ్వలేదని కావున తెలంగాణ రాష్ట్రంలో ఉన్న మాదిగ ఉపకులాలను మళ్లీ మోసం చేయడానికి శనివారం జరిగిన బహిరంగ సభలో బిజెపి ఎస్సీ వర్గీకరణ గురించి ఎలాంటి హామీ ఇవ్వలేదని కేంద్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మాదిగ మాదిగ ఉపకులాల మీద ప్రేమ ఉంటే తక్షణమే ఏకగ్రీవ తీర్మానం చేసి నిరూపించుకోవాల్సిందిగా టీఎంఆర్‌పిఎస్ డిమాండ్ చేస్తుంది. నరేంద్ర మోడీ ఏ మొఖం పెట్టుకొని హైదారాబాద్‌లో మాదిగ సభలకు వస్తారని తెలంగాణలో మాదిగ మాదిగ ఉపకులాలు, రేపు జరగబోయే ఎన్నికల్లో బిజెపి ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జి కత్తి ఉపేందర్ మాదిగ సూర్యాపేట జిల్లా నాయకులు గూడూరు ఉపేందర్, టీఎంఆర్‌పిఎస్ సీనియర్ నాయకులు కత్తి రవీం దర్ ఒగ్గు వీరయ్య, వగు రాజు మాదిగ, ఆరేప్ర భాకర్, గూడపూరి పవన్, మాతంగి వెంకన్న, జిల్లా శ్రీను, చింత గోపి తదితరులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి: జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆర్‌వి.కర్ణన్








**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**

ఎన్నికల విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని ఉదయాధిత్య భవన్‌లో ఆర్‌ఓలు, ఏఆర్‌ఓలు, సెక్టార్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్టార్ ఆఫీసర్లు చాలా జాగ్రత్తగా తమ బాధ్యతలు నిర్వహించాలని ఆయన తెలిపారు. నియోజకవర్గ కేంద్రాలలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్లలో సెక్టార్ వైస్‌గా ఎని న్నికల మెటీరియల్‌ను పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో కనీస సౌకర్యాలు కల్పనలో భాగంగా త్రాగునీరు, టాయిలెట్స్, విద్యుత్ సౌకర్యం మొదలగు పెండింగ్ ఉంటే సెక్టార్ ఆఫీసర్లు ఇంజనీరింగ అధికారులు, ఎంపిడిఓలు పంచాయతీ కార్యదర్శులు వెంటనే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ఎన్నికల తేదీన ఎన్నికల సిబ్బందికి భోజన సదుపాయం కూడా పంచాయతీ కార్యదర్శులే ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఫాం 12(డి) అబ్సెంట్ ఓటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అబ్సెంట్ ఓటర్ల కోసం ఆర్‌ఓల స్థాయిలో ఒక రూట్‌ను మ్యాప్‌ను రూపొందించుకోవాలని ఆయన సూచించారు. అబ్సెంట్ ఓటర్ల కోసం ఎన్నికల సిబ్బందిని కెటాయించి ఆయా తేదీలలో ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు 80 సంవత్సరాలకు పైపడిన వారికి, పిడబ్ల్యూడి ఓటర్లకు ఈ సౌకర్యం కల్పించాలన్నారు. కొత్త ఓటర్ల జాబితాలు వచ్చినందున ఒకసారి చెక్ చేసుకోవాలన్నారు. బూత్‌లెవల్‌లో అవగాహన కలిగించాలన్నారు. ఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బంది వారికి కెటాయించిన నియోజకవర్గ కేంద్రాలలో ఫాం 12 ద్వారా తమ ఓటును వినియోగించుకోవాలని ఆయన కోరారు. అదేవిధంగా ఇతర జిల్లాలలో తమ ఓటు ఉన్నట్లయితే వారికి ఎన్నికల నిబంధనల మేరకు ఓటు వేయడానికి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికల విధులలో భాగంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రిజిస్టర్లను ఏలా నిర్వహించాలి. ఫ్రో ఫార్మ్లలను ఏలా పూర్తి చేయాలి, ఈవిఎం మిషన్లు ఏ విధంగా ఏర్పాట చేసుకోవాలి మాక్ పోలింగ్ ఏలా నిర్వహించాలి. సాంకేతిక సమస్యలు తలెత్తితే ఏమి చేయాలి, తదితర సమగ్ర అంశాలపై అవగాహన కలిగించారు. అదేవిధంగా కలెక్టర్ పలువురు సెక్టార్ ఆఫీసర్లను ప్రశి న్నించి సమాధానాలను రాబట్టారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో ఆర్వోలు హేమంత్ కేశవ్‌పాటిల్, జె.శ్రీనివాస్, రవి, చెన్నయ్య, శ్రీరాములు, మాస్టర్ ట్రైనర్‌లు తరాల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 30న పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్**

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:** రాష్ట్ర శాసనసభకు జరుగనున్న సాధారణ ఎన్నికల పోలింగ్ సందర్భంగా నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస థలకు నవంబర్ 30న పోలింగ్ రోజున నెగోషియే బుల్ ఇన్స్ట్రుమెంట్ ఆక్ట్ 1881 (సెంట్రల్ ఆక్ట్ ఎక్స్ఎక్స్6 1881) కింద వేతనంతో కూడిన ప్రభుత్వం సెలవును జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అర్‌వి.కర్ణన్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలింగ్‌కు ఎన్నికల సిబ్బంది ఏర్పాట్లు చేసేందుకు గాను పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, కళాశాలలకు నవంబర్ 29న కూడా వేతనంతో కూడిన సెలవు ప్రకటించారు.

## సూర్యాపేట జిల్లాలో 30 నామినేషన్లు తిరస్కరణ

**-124 నామినేషన్లు చెల్లుబాటు**



**ప్రభాతవార్త సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలోని నాలుగు నియోజకవర్గ కేంద్రాల్లో సోమవారం నామినేషన్లను అధికారులు పరిశీలించారు. ఈనెల 3 నుంచి 10వరకు 154మంది అభ్యర్థులు నామినేషన్లు సమర్పించగా స్క్రూటినీలో 30 నామినేషన్లు తిరస్కరించినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎస్.వెంకట్రావు తెలిపారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 40మంది అభ్యర్థులకు గాను 5నామినేషన్లు తిరస్కరించగా, 35మంది అభ్యర్థులు నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయి అన్నారు. కోదాడ నియోజకవర్గంలో 39మంది అభ్యర్థులకు గాను మూడు తిరస్కరణకు గురికాగా 36మంది నామినేషన్లు చెల్లుబాటు అయినట్లు తెలిపారు. సూర్యాపేట నియోజకవర్గంలో 42మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 10 తిరస్కరించినట్లు, 32మంది అభ్యర్థులు నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయి అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గంలో 33మంది అభ్యర్థులు నామినేషన్లు వేయగా 12 నామినేషన్లు తిరస్కరించబడ్డాయి. 21మంది అభ్యర్థులు నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయి. జిల్లా వ్యాప్తంగా 124మంది అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా ఉన్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

### కోదాడలో...

**కోదాడ బరిలో 36 మంది అభ్యర్థులు -ఆర్ఓ సూర్యనారాయణ**

**కోదాడ రూరల్ ప్రభాతవార్త:** కోదాడ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ముగిసిందని కోదాడ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సూర్యనారాయణ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోదాడ నియోజకవర్గంలో మొత్తం 39 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా సోమవారం స్క్రూటినీలో ముగ్గురు సరైన పత్రాలు సమర్పించకపోవడంతో వారిని తిరస్కరించినట్లు తెలిపారు. వారిలో నూకల పద్మారెడ్డి నోటరీ సమర్పించకపోవడంతో వలన స్క్రూటినీలో తీసేయడం జరిగిందని అన్నారు. చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి ప్రపోజల్ సంతకాలు చేయకపోవడం వలన స్క్రూటినీలో తీసేయడం జరిగిందని అన్నారు. చెవుల వెంకటేశ్వర్లు ప్రపోజల్ సంతకాలు చేయకపోవడం వల్ల స్క్రూటినీలో తిరస్కరించడం జరిగిందని అన్నారు. కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా 39 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయగా ముగ్గురు స్క్రూటినీలో




తిరస్కరించబడినారన్నారు. కోదాడ ఎన్నికల బరిలో 36 మంది అభ్యర్థులు ఉన్నారని ఆర్వో సూర్యనారాయణ తెలిపారు.

### హుజూర్‌నగర్‌లో..

**5 నామినేషన్ల తిరస్కరణ - 35 నామినేషన్లు ఓకే**

**హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త :** హుజూర్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా నామినేషన్ల గడువు ఈనెల 10న పూర్తయిన విషయం తెలిసిందే. ఎన్నికల్లో హుజూర్‌నగర్‌లో పోటీ చేసేందు కు 40 మంది ప్రధాన పార్టీలుతోపాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని రిటర్నింగ్ అధికారి జగదీశ్వర్‌రెడ్డి తెలిపారు. సోమవారం ఈ నామినేషన్లను పరిశీలించగా 5గురు అభ్యర్థుల నామినేషన్లు సక్రమంగా లేకపోవడంతో తిరస్కరణకు గురైనట్లు ఆయన తెలిపా రు. తిరస్కరణకు గురైన అభ్యర్థులు సాముల శివారెడ్డి, చిలక కిశోర్‌కుమార్, నాగారపు పాండు, కేతావత్ కిషన్, సపావట్ సుమన్ నామినేషన్లు ఉన్నాయన్నారు. మిగతా 35 మంది నామినేషన్లు స క్రమంగా ఉన న్నట్లు ఆయన తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ఈనెల 15 వరకు ఉందని తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు అనంతరం ఎంత మంది అభ్యర్థులు రంగంలో ఉండేది తెలుస్తుంది.

### మిర్యాలగూడలో..

**నామినేషన్ల పరిశీలన (స్క్రూట్నీ)లో 12 నామినేషన్ల తొలగింపు**

**-33 నామినేషన్లకు ఆమోదముద్ర**

**మిర్యాలగూడ,నవంబర్ 13 ప్రభాతవార్త :** జరగనున్న సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో సోమవారం నిర్వహించిన నామ పత్రాల పరిశీలన(స్క్రూట్నీ)లో భాగంగా మిర్యాలగూడ రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సాధారణ పరిశీలకులు ఐఎఎస్ అధకారి అవినాప్ చంపావత్, అర్డీఓ చెన్నయ్య అధ్వర్యంలో మిర్యాలగూడ అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ చేసేందుకు అభ్యర్థులు దాఖలు చేసిన నామినేషన్లను అభ్యర్థుల సమక్షంలోనే క్షుణంగా పరిశీలించారు. సరైన పత్రాలు సమర్పించని 12మంది అభ్యర్థుల నామ పత్రాలను తొలగించినట్లు రిటర్నింగ్ అధికారి చెన్నయ్య తెలిపారు. మిర్యాలగూడ అసెంబ్లీ స్థానానికి అభ్యర్థులుగా మొత్తం 145 మంది నామినేషన్లు దాఖలు చేయగా 33మంది అభ్యర్థులు నామపత్రాలను అన్ని వివరాలు పొందుపర్చడంతో ఒకే చేసిన అధికారులు 12 మంది నామినేషన్లు మాత్రం రిజెక్ట్ చేశారు. తొలగించిన వారిలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బత్తుల మాధవి, సిపిఎంకు చెందిన డబ్బీకార్ మల్లేష్, బిఎస్‌పికి చెందిన జాడి రాజు, బిజెపికి చెందిన జవ్వాజి సత్యనారాయణ, సిపిఎం ఎంఎల్ రెడ్‌స్టార్‌కు చెందిన మెరుగు వసంతకుమార్, ఇండిపెండెంట్ అభ్యర్థులు అన్నపూర్ణ, అనిల్, సపావత్ మధు, వడ్లమూరి మహేందర్,ఎం.అశోక్‌కుమార్ తదితరులున్నారు. ఇక విత్‌డ్రా పర్వం ముగిసిన తర్వాత బరిలో నిలిచే వారు ఎందరో తెలిపోనుంది. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరులో 9 మంది అభ్యర్థుల తిరస్కరణ

ఆలేరు, నవంబర్ 13, ప్రభాతవార్త: ఆలేరు శాసనసభ నియోజకవర్గానికి దాఖలైన నామినేషన్లలో తొమ్మిది మంది అభ్యర్థుల తిరస్కరణకు గురయ్యారు. ఈ నెల 3 నుంచి పదో తేదీ వరకు నామపత్రాలు స్వీకరణ సందర్భంగా మొత్తం 31 మంది అభ్యర్థులు, 49 సెట్ల నామినేషన్లను దాఖలు చేశారు. ఆలేరులోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో సోమవారం స్రుటిలో జరిగింది. బీర్ల అనిత( కాంగ్రెస్), డా కుడుదల నగేష్( కాంగ్రెస్ ), గందమల్ల లింగస్వామి(బీఎస్పీ), గొంగిడి మహేందర్‌రెడ్డి(బారాస), ఆరుట్ల వేణుగోపాలచారి(ఎన్ఐఎన్‌ఎస్పీ), కొత్త కృష్ణయ్య(ఎస్సీపీ), గజ్జెల మైసమ్మ(ఆర్టిఐ), బానోతు వెంకటేష్(స్వతంత్ర), బొడుసు మహేష్(స్వతంత్ర) తిరస్కరణ గురైన వారిలో ఉన్నారు. మిగతా 22 మంది అభ్యర్థులు సనామపత్రాలు ఆమోదం పొందినట్లు అధికారులు తెలిపారు.

## చండూరులో ఒక నామినేషన్ తిరస్కరణ

**చండూరు,13నవంబర్,ప్రభాతవార్త:**

సాధారణ ఎన్నికల నిర్వహణలో భాగంగా మునుగోడు అసెంబ్లీ స్థానానికి దాఖలైన నామినేషన్‌ల పరిశీలన ప్రక్రియ సోమవారంతో ముగిసింది.మునుగోడు అసెంబ్లీ స్థానానికి మొత్తం 51మంది అభ్యర్థులు నామినేషన్‌లు దాఖలు చేయగా, సోమవారం రిటర్నింగ్ అధికారి కె.దామోదర్‌రావు నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు కె. బాల సుబ్రమణ్యంలు పరిశీలన నిర్వహించారు. మొత్తం 51 నామినేషన్‌లలో 1నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు వారు తెలిపారు. పలు సాంకేంతిక కారణాలవల్ల ఇండియన్ బిలివర్స్ పార్టీ అభ్యర్థి పందుల పాండరీ నామినేషన్ తిరస్కరణకు గురైనట్లు ఎన్నికల అధికారలు వెల్లడించారు. దీంతో 50మంది అభ్యర్థులు ప్రస్తుతం ఎన్నికల బరిలో ఉండగా, నామినేషన్ ఉపసంహరణకు చివరిరోజైన 15న ఎంతమంతి అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉండనున్నారో తెలియనుంది.

## తెలుగు వెలుగు స్ఫూర్తినంది జాతీయ పురస్కారానికి ఎంపికైన సూర్యాపేట జిల్లా యువకులు

*మునగాల ప్రభాతవార్త:*

తెలుగువెలుగు సాహితీ వేదిక జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ సాంస్కృతిక సంగీత సాహిత్య నృత్య సమేళనం 2023ను విజయవాడలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా, మునగాల మండలం, జగన్నాధపురం గ్రామ యువకులు స్వచ్ఛం దంగా చేస్తున్న సేవలకుగాను సామాజిక సేవా విభాగంలో మదర్‌థెరిస్సా యువజన సంఘం వ్యవస్థాపకులు షేక్ జానీ, సభ్యులు, కానిస్టేబుల్ వి. లోకేష్, కిత వీరబాబు, ఏం. ఫనిందర్‌లను సామాజిక సేవా విభాగంలో తెలుగు వెలుగు స్ఫూర్తినంది జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలుగు వెలుగు సాహితీ వేదిక జాతీయ కన్వీనర్లు డాక్టర్ రాంగిశెట్టి రమేష్, బ్రహ్మ డాక్టర్ వలబోజు మోహన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 10 డిసెంబర్ 2023న విజయవాడలోని బాలోత్సవ్ భవన్‌లో తెలుగు వెలుగు జాతీయ పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఈ జాతీయ పురస్కారాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలకు ఎంపిక కావడం పట్ల గ్రామస్తుల హర్షం వ్యక్తం చేస్తున్నారు.






## అన్నదానం మహా పుణ్య దానం

-వాసవి క్లబ్ గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి

*మునగాల ప్రభాతవార్త:*



సమాజంలో ప్రతి ఒక్కరు అన్నదానాన్ని మహా పుణ్యదానంగా భావించి దానగుణంతో తమకు తోచిన స్థాయిలో ఎదుటి వారి ఆకలి తీర్చేందుకు అన్నదానం చేయాలని వాసవి క్లబ్ 104ఏ, గవర్నర్ వెంకట గురుమూర్తి శ్రీలక్ష్మి దంపతులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక హరిహరసుత అయ్యప్ప స్వామి దేవాలయ మహా అన్నదాన మండపం నందు వారి పెళ్లిరోజు సందర్భంగా వంగవీటి వెంకట గురుమూర్తి శ్రీలక్ష్మి దంపతులు వారి కుటుంబ సభ్యులతో కలిసి అయ్యప్ప స్వాములకు అన్నదానం చేశారు. అనంతరం స్వాములకు పండ్లు పంపిణీ చేసి, వారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గ్రేటర్ మునగాల సభ్యులు వారిచే ఫ్రూట్ కటింగ్ చేయించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వంగవీటి అంజయ్య, రీజన్ చైర్మన్ వంగవీటి లోకేశ్వరరావు, జోన్ చైర్మన్ చిల్లంచర్ల శ్రీనివాసరావు, కార్యదర్శి చెక్క కిషోర్, కోశాధికారి అర్వపల్లి రామారావు, బొగ్గరపు విజయ సారధి, మరియు ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాసాచారి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌కేంద్రాలను సందర్శించిన కన్నన్

*డిండి, నవంబర్ 13, ప్రభాతవార్త*



డిండి మండలకేంద్రంలోని పోలింగ్ కేంద్రంలోని 140,141,142,143 బూత్‌లను జిల్లా ఎన్నికల పరిశీలకులు కన్నన్ ఐఎఎస్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలోని ఏర్పాట్లను పరిశీలించి ఆయా కేంద్రాల సిబ్బందికి తగు సలహాలు, సూచనలు అందజేశారు. ఆయన వెంట మండల తహశీల్దార్ తిరుపతయ్య, నాయబ్ తహశీల్దార్ చంద్రశేఖర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గోపరాజు శ్యాంనాయక్, పంచాయతీ కార్యదర్శి సతీష్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ ఎన్నికల కార్యాలయ ప్రారంభోత్సవం

*చింతపల్లి ప్రభాతవార్త:*



భారతీయ జనతా పార్టీ దేవరకొండ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి లాలూ నాయక్ గెలుపే లక్ష్యంగా సోమవారం చింతపల్లి మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ అధ్యక్షతన బీజేపీ ఎన్నికల కార్యాలయాన్ని బీజేపీ చింతపల్లి మండల ఎన్నికల ఇంచార్జి అంకూరి నర్సింహ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనాధాశ్రమంలో అన్నదానం

*మునగాల ప్రభాతవార్త:*



మునగాల మండలం జగన్నాధపురం గ్రామ వాసులైన ఎస్.కే.మస్తాన్ లైన్మెన్ అయిన అకాలంగా మరణించడం జరిగింది. వారి దహన కార్యక్రమం పేరు మీద మునగాల మండలం ముకుందాపురం గ్రామ సరిహద్దుల్లో గల ఇందిరా వృద్ధాప్య అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వారి కుటుంబ సభ్యులు మాజీ సర్పంచ్ ఎస్.కే. సైదా ఖాజాబీ, ఎస్.కే.మీరంబీ, నసీమా బేగం, ఎస్.కే.సలీం, ఎస్.కే.పీరు, ఎస్.కే రఫీ, షరీఫ్, నాగిరెడ్డి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్వాధీనం

*డిండి,నవంబర్ 13, ప్రభాతవార్త*

డిండి మండలపరిధిలోని ఎల్లగడ్డతండాలో రమావత్ సంతోష్ అనే వ్యక్తి ఇంట్లో అక్రమంగా నిల్వవుంచిన ఆరు లీటర్ల గుడుంబాను డిండి ఎస్ఐ దేరంగుల సైదులు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు చేపట్టి స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈసందర్భంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలని, అక్రమంగా మద్యం తయారు చేసిన, నిల్వలు ఉంచిన కేసులను నమోదు చేస్తామని హెచ్చరించారు.




## అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



అక్రమంగా మద్యం రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, గ్రామాలలో బెల్ట్ షాపులు నిర్వహించిన సీజ్ చేసి కేసులు నమోదు చేస్తామని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. కోదాడ పట్టణంలోని కటకం గూడెం రోడ్డు నందు ఎక్సైజ్ సిబ్బంది రహదారి తనిఖీలు చేస్తుండగా దొడ్డి నాగరాజు ఆటోలో రెండు కాటన్ల(96) మద్యం సీసాలను బెల్ట్ షాపుకు చేరవేస్తుండగా పట్టుకొని కేసు నమోదు చేసి ఆటో మద్యం సీసాలను స్వాధీన పరుచుకున్నట్లుగా తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సైలు సైదులు, సత్యనారాయణ, సిబ్బంది శ్రీనివాస్, నాగయ్య, నరేష్, ఉదయ్ పాల్గొన్నారు.

## కాజ్‌వే మరమ్మత్తులు చేపట్టాలి

*నడిగూడెం, నవంబర్ 13 ప్రభాతవార్త:*

మండలంలోని రత్నావరం గ్రామం వెలుపల అలుగుపై నిర్మించిన కాజ్‌వే దెబ్బతిని రాకపోకలకు ఇబ్బందిగా మారింది. భారీ వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. కాజ్‌వేపై మూడు నాలుగు చోట్ల పెద్ద రంధ్రాలు ఏర్పడ టంతో తాత్కాలిక మరమ్మత్తులు జరిపించారు. వాహనాలు వస్తూ పోతుడటంతో తిరిగి యధాస్థితికి చేరుకుంటున్నాయి. నిత్యం ఈ కాజ్‌వే ద్వారా ఎన్నో గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. రద్దీగా ఉండే రహదారిపై ఉన్న కాజ్‌వే దెబ్బతినడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. వానకాలం ధాన్యం సీజన్ కావడంతో ఎన్నో భారీ వాహనాలు ప్రయాణించాలంటే డ్రైవర్లు ఆందోళన చెందుతున్నారు. అధిక లోడ్‌కు కాజ్‌వే కూలిపోతే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం లేకపోలేదు. మరమ్మత్తులు జరిపించాలని అధికారులకు ఏండ్ల తరబడి విన్నవిస్తున్నప్పటికి ఫలితం లేకుండా పోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాజ్‌వే మరమ్మత్తులు జరిపించాలని పలువురు కోరుతున్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

*నడిగూడెం, నవంబర్ 13 ప్రభాతవార్త:*

మండలంలో వానకాలం ధాన్యం చేతికి వస్తున్నందున కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. ప్రస్తుతం నడిగూడెం, సిరిపురం గ్రామాల్లో మాత్రమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారు. మిగిలిన గ్రామాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు మధ్య దళారీలను ఆశ్రయిస్తున్నారు. వ్యవసాయ బోర్లు, బావుల కింద పూర్తిస్థాయిలో వరిపంట చేతికి వచ్చింది. సాగర్ ఎడమ కాలువ కింద ఇప్పుడు ఇప్పుడే వరికోతలు ప్రారంభించారు. ఈలోపే ధాన్యం కొనుగోలు కేంద్రాలను పలు గ్రామాల్లో ప్రారంభిస్తే సౌకర్యంగా ఉంటుందని గిట్టుబాటు ధర లభిస్తుందని రైతులు అంటున్నారు. అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రాల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఘనంగా వాసవి క్లబ్ గవర్నర్ పెళ్లిరోజు వేడుకలు

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త*

వాసవి క్లబ్ గవర్నర్ వంగవీటి వెంకట గురుమూర్తి శ్రీలక్ష్మి దంపతుల పెళ్లి రోజు వేడుకలను సోమవారం నేరేడుచర్లలో వాసవి, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలోఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు కొత్తా లక్ష్మణ్, వీరవల్లి శ్రీలతా కోటేశ్వరరావుల ఆధ్వర్యంలో ఫ్రూట్స్ కటింగ్ చేసి స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. పలుచోట్ల మొక్కలు నాటి ఉసిరి మొక్కలను పంపిణీ చేశారు. నిరుపేదలకు స్టీల్ డబ్బాలను పపంపిణీ చేసి గోవుకు సేవచేశారు. అనంతరం దీపావళి అమావాస్య సందర్భంగా ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి మిరియాల ప్రసాద్ శోభ దంపతులు,రేపాల జగన్ రాజ్యలక్ష్మి దంపతుల సౌజన్యంతో నిరుపేదలకు అమావాస్య అన్నదానాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో



వనితా క్లబ్ ప్రధాన కార్యదర్శి పొలిశెట్టి సంధ్య, మాజీ అధ్యక్షులు కందిబండ శ్రీనివాసరావు, ఊటుకూరు నటరాజ్, మాజీ ప్రధాన కార్యదర్శి పాల్వాయి గోపాలకృష్ణ, చందా కిషన్,గరిణె వాసు, మధు, కందిబండ రోజా తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**- రూ.55 వేల ఆర్థిక సహాయం అందించిన మాజీ పాలకవర్గం**

*హుజూర్‌నగర్‌రూరల్ నవంబర్ 13 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన 1వ వార్డు మాజీ కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్‌యాదవ్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు. శ్రీనివాస్‌తో పని చేసిన నాటిచైర్మన్, పాలకవర్గ కౌన్సిలర్లు అందరు ఆయన కుటుంబానికి రూ.55 వేలు ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు సోమవారం అందించారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ పిల్లి శ్రీనివాస్‌యాదవ్ 1వ వార్డు కౌన్సిలర్‌గా పని చేసిన సమయంలో వార్డు ప్రజల సమస్యలు, అభివృద్ధి కోసం పని చేశారని ఆయన మరణం బాధించిందన్నారు. నిత్యం ప్రజలతో ఉండే శ్రీనివాస్ చనిపోవడం వార్డు ప్రజలకుతీరనిలోటన్నారు. కష్టాల్లో ఉన్న వారి కుటుంబానికి తమ వంతుగా కొంత ఆర్థిక సహాయం అందించామన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ జక్కుల వెంకయ్య, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మాజీ వైస్ చైర్మన్ దొంతిరెడ్డి సంజీవరెడ్డి, యల్లావుల రాములు, జడ శ్రీనివాస్‌యాదవ్,,తేజావత్ రవినాయక్, కుక్కడపు కాశయ్య, కంకణాల పుల్లయ్య, బెల్లంకొండ శ్రీనివాస్‌గౌడ్, మీసాల కిరణ్, కాలవపల్లి బ్రహ్మారెడ్డి, ఎర్రంశెట్టి పిచ్చయ్య,కోట ఉమా సతీష్, నందిగామ శంభయ్య, చింతకాయల రాము, కామిశెట్టి రవి, జక్కుల వెంకటేశ్వర్లు, కోడి ఉపేందర్, చక్రాల వేణు తదితరులు పాల్గొన్నారు.

# పాత బస్టాండ్, లింగగిరి రోడ్‌లో నిత్యం సమస్యలే

### ట్రాఫిక్ నియంత్రణ లేక ఇబ్బందులు

*హుజూర్‌నగర్‌టౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త*

రెవిన్యూ డివిజన్ కేంద్రమైన పాత తాలుకా కేంద్రం హుజూర్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్యతో నిత్యం వాహనదారులు, ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నా రు. హుజూర్‌నగర్‌లో రోడ్ల విస్తరణ చేసినా ఫుట్‌పాత్‌లపై, రోడ్లపై వ్యాపారాలు పెరిగిపోవడంతో నిత్యం హుజూర్‌నగర్‌లో ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయి. పట్టణంలోని లింగగిరి రోడ్డుతోపాటు పాత బసా ్టండ్ సెంటర్, ఇందిరాచౌక్, రాజీవ్‌చౌక్ ప్రాంతాల్లో ప్రతిరోజు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడం లేదు. పట్టణంలోని ప్రధాన రహదారి ఒకవైపు పూర్తిగా నిర్మించడం, రెండవ వైపు నిర్మాణ విషయంలో కోరు ్ట కేసు వల ్లనిర్మాణం జరగక పోవడం, అలాగేరహదారి గుంతలమయంగా మారడంతో వాహనాలు ఒకేవైపు రహదారిపై వచ్చి పోవడం జరుగుతుండటంతో ట్రాఫిక్ జామ్ జరగడంతోపాటు దుమ్ము, ధూళితో ప్రజలు ఇబ్బందులు పడటమే కాకుండా ఇక్కడ నిత్యం రోడ్డు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి. ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికల వేళ రా జకీయ పార్టీల ప్రచారాలు, ప్రచార వాహనాలు ఎక్కువ కావడంతో ఇక్కడ ట్రాఫిక్ నియంత్రణ అనేది పెద్ద సమస్యగా మారింది. అనేక చోట ్ల తోపుడు బ ండ్లు వ్యాపారాలు, మొబైల్ టిఫిన్ సెంటర్ల వాహనాలు రోడ్లపై ఉంచి నిర్వహిస్తుండటంతో పాటు లోకల్, వివిధ గ్రామాలకు వెళ్లే ఆటోలు రోడ్లపైనే పార్కింగ్ చేస్తూ ఉంచడంతో ప్రధాన రహదారిలో ప్రతిచోటా ట్రాఫిక్



అంతరాయం జరుగుతుంది. ట్రాఫిక్ నియంత్రణ చేయాల్సిన పోలీస్ అధికారులు గత ంలో పాత బస్టాండ్, పొట్టి శ్రీరాములు సెంటర్, ఇందిరాచౌక్ (అడ్డరోడ్డు)ల వద్ద ట్రాఫిక్ కానిస్టేబుళ్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్ నియంత్రణ చేసేవారు. కానీ కొంతకాలంగా ట్రాఫిక్ కానిస్టేబుల్స్ లేక ఈ రెండు ప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు మళ్లీ తలెత్తాయి. ముఖ్యంగా లింగగిరి రోడ్డు, కూరగాయల మార్కె ట్ సెంటర్, మటన్ మార్కెట్లు ఉండటంతో ఈ సమస్య ఇంకా ఎక్కువవుతుంది. కొంత మంది రోడ్లను, ఫుట్‌పాత్‌లను ఆక్రమించి వ్యాపారాలు చేస్తున్నా పోలీస్, మున్సిపల్ అధికారులు పట్టించుకోకపోవడంతో వ్యాపారాలతో వారు లాభాలు సంపాదిస్తుంటే ట్రాఫిక్ సమస్యలతో వాహనదారులు, పట్టణ ప్రజ లు తీవ్ర ఇబ ్బందులు పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి పట్టణంలో ట్రాఫిక్ నియం త్రణ చేసి దుమ్ము, ధూళి నుంచి రక్షించాలని పలు వురు కోరుతున్నారు.

## మండలంలో ఘనంగా దీపావళీ పర్వదిన వేడుకలు

*నడిగూడెం, నవంబర్ 13 ప్రభాతవార్త:*

మండలంలో దీపావళీ పర్వదిన వేడుకలు ఘనంగా ఆనందోత్స వాలతో జరుపుకున్నారు. సుదూర ప్రాంతాల వారంత స్వగ్రామాలకు చేరుకుని కుటుంబసభ్యులు, బంధువులు, స్నేహితుల నడుమ ఆనందోత్స వాలతో పండుగ చేసుకున్నారు. వేకువజామున తలంటూ స్నానాలను ఆచరించి ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నరక చతుర్ధశి, దీపావళీ ప్రాధాన్యతను తెలుసుకున్నారు. ఇండ్ల ముందు దీపాలను వెలిగించారు. వీధులన్ని దీపాల శోభను సంతరించుకున్నాయి. బాణాసంచాలు కాల్చారు. పిల్లలు, పెద్దలు ఆనందోత్స వాలతో బాణాసంచాలు కాల్చి దీపావళీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నడిగూడెం, రామాపురం, రత్నావరం, తెల్లబెల్లి, సిరిపురం, వల్లాపురం తదితర గ్రామాల్లోని పలు దేవాలయాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాద వినియోగంతో కార్యక్రమాలు ముగిసాయి.

## ఎన్నికల బరిలో 21 మంది అభ్యర్థులు

### ఏడుగురు అభ్యర్థుల నామినేషన్ ఉప సంహరణ

*నిడమనూరు, నవంబరు 13, ప్రభాతవార్త:*

నాగార్జునసాగర్ నియోజకవర్గం నుంచి 21 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా ఎన్నికల బరిలో ఉన్నట్లు అర్‌వో శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 28 మంది ఎమ్మెల్యే అభ్యర్థులుగా నామినేషన్లు వేయగా, వారిలో ఏడుగురు అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరణ చేసుకున్నారు. ఉపసంహరణ చేసుకున్న వారిలో మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డితో పాటు మరో అరుగురు ఉపసహరించుకున్నారు. నియోజకవర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఎన్నికల ప్రచారం డీజే పాటలతో జోరుగా కొనసాగిస్తున్నారు. ఎన్నికల ప్రచారంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, రాజిరెడ్డి తదితరులు ఉన్నారు.




## వైభవంగా మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు

*మేళ్ళచెరువు నవంబర్ 13 ప్రభాతవార్త*



స్థానిక శ్రీఇష్టకామేశ ్వరి సమేత శ్రీస్వయంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో సోమవారం సోమావతి అమావాస్య సందర్భంగా ఏకాదశ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకములు, పంచామృతాభిషేకములు, కుంకుమార్చనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత వైభవంగాజరిగాయి. అన్నప్రసాద వితరణ దాతలు కర్నాటి వీరారెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డిలను ఆలయ మర్యాదలతో సత ్కరించారు. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, చైర్మన్ వర్రా వెంకటరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## చీకటిని పారద్రోలి వెలుగులు నింపే ధీపావళి

*నేరేడుచర్లటౌన్ నవంబర్ 13 ప్రభాతవార్త*



చీకటిని పారద్రోలి వెలుగులు నింపి విజయానికి చిహ్నంగా జరుపుకునే దీపావళి పండుగను నేరేడుచర్ల పట్టణం, మండలంలో అత్యంత సాంప్రదాయసి ద్ధంగా భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. గృహాలను దీపాలంకరణలతో అలంకరించి, నూతన వస్త్రాలను ధరించి పిండి వంటలతో ఘుమఘుమలాడించారు. ఆదివారం ఉదయం సాంప్రదాయసిద ్ధంగా తీసుకొని సోమవారం గృహాలను ప్రత్యేకంగా అలంకరించి వేద పండితులచే కేదారేశ్వర నోములను నోచుకున్నారు. రాత్రి సమయంలో ఉత్సా హంగా బాణసంచా కాల్చి మారో ్మగించారు. దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా వి క్రయించే దుకాణాలు, పూజసామాగ్రి విక్రయించే దుకాణాలు, వస్త్ర దుకాణాలు వినియోగదారులచే కిటకిటలాడాయి. గృహాల ముందు మహిళలు దీపాలు వెలిగించడంతో వీధులు, గృహాలు వెలుగులతో నిండిపోయాయి. బంధువులు, స్నేహితులతో గృహాలన్నీ సందడిగా కనిపించాయి. వెలుగుల పండుగ దీపావళిని భవిష్యత్ వెలుగులతో నింపాలని ఆనందోత్సా హాల మధ్య జరుపుకున్నారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

*త్రిపురారం,13నవంబర్,ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని 8 వార్డుకు చెందిన మేకల చందన అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్యఖర్చుల నిమిత్తం స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిదంగా మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన పడిశేల శ్రీను ఇల్లు ప్రమాదవశాత్తు విద్యుత్‌ఘాతానికి గురికావడంతో ఘటన స్థలాన్ని సందర్శించి బాధితుడికి 5వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు.ఆయన వెంట జంగిలి శ్రీను, కొండల్, తదితరులు ఉన్నారు.

# కాళోజి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



పురుగుల కృష్ణ, పంగ యాదగిరి, పురుగుల మల్లయ్య, నల్ల సతీష్, కోమటి అజయ్ పరుషరాములు, రవి, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

**మోత్కూరు, ప్రభాతవార్త :**

నిజాం నిరంకుశ పాలనపై కలం ఎక్కుపెట్టిన ప్రజాకవి, స్వాతంత్ర సమరయోధులు కాళోజి నారాయణ రావు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. సోమవారం మోత్కూరులో కాళోజి నారాయణ రావు 21వ వర్ధంతి సందర్భంగా బీసీ రిజర్వేషన్ సాధన సమితి(బిఆర్ఎస్ఎస్) ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. విద్యార్థి దశలో ఉద్యమాలకు ఆకర్షితులై ఆర్య సమాజ్, పౌర హక్కుల సాధనలాంటి సత్యాగ్రహం, గ్రంధాలయం ఉద్యమంతో నిరంతరం కృషి చేశారని ఆయన సేవలకు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు

# రాజాపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రామనామ భజన

**రాజాపేట ప్రభాతవార్త:**

భక్తి భావంతో సాంప్రదాయంగా శ్రీరామ శ్రీ కృష్ణ నామ జప యజ్ఞం సోమవారం రాజాపేటలో ఉత్సాహంగా సాగింది. రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో రాత్రి శతకోటి హరే రామ నామ సంకీర్తన కార్యక్రమం సందర్భంగా శ్రీరామ శ్రీకృష్ణ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో హరే రామ నామ సంకీర్తన జరిగింది. 7 గంటలకు ప్రారంభం అయిన ఈ కార్యక్రమంలో గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బోజు రాధమ్మ, బల్ల దామోదర్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు బిర్రు సుదర్శన్, నమిల బాలకిషన్,



నాల్ల శేఖర్, ఆడెపు శేఖర్, బెజుగం శేఖర్, కూనూరు బిక్షపతి, మఠంల రమేశ్వర్ దాస్, ఆనందరం, నంగునూరు రాజు, ఉప్పల రమేష్, రావి శంకర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. అధిక సంఖ్యలో భక్తులు భజనలో పాల్గొన్నారు.

# తమ సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రతిఒక్కరూ యోగా చేయాలి

## భోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ శిక్షకురాలు సంధ్య

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**

అందరూ తమ సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా చేయాలని భోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ శిక్షకురాలు సంధ్య సోమవారం ఒక ప్రకటనలో ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. శీతాకాలం ప్రారంభం అయినందున వివిధ రకాల జబ్బులు చుట్టుము డతాయని, అందులో ముఖ్యంగా గుండె సంబంధిత వ్యాధులు గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుందని, దీనికి కారణం రక్త ప్రసరణ లోపమని, దీనిని అధిగమించడానికి శరీరానికి యోగ, వ్యాయామం ఎంతో అవసరం అని అన్నారు. యోగ సాధనలో మనలో చాలా మంది చాలా రుగ్మతలను దూరం చేసుకుంటున్నారని, యోగా సాధనలో చాలా వ్యాధులు నయమవుతాయని యోగాతో ఏకాగ్రత, శారీరక, మానసిక పరిపక్వత లభిస్తాయని తెలియజేశారు. యోగా చేయడానికి వయస్సుతో సంబంధం లేదని, ఏ వయస్సులో ఉన్న వారైనా తమ సంపూర్ణ ఆరోగ్యం కోసం యోగా చేయవచ్చునని అన్నారు.



# శివాచాయ మహాస్వామి పాదయాత్రకు ఘన స్వాగతం

**భువనగిరి ప్రభాతవార్త:**

ధర్మ సంస్థాపన కోసం శ్రీ బ్రహ్మశ్రీ డాక్టర్ రాయచోటేశ్వర శివా చాయ మహాస్వామి చేపట్టిన ధర్మ జాగృతి మహాపాదయాత్రకు భువనగిరిలో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి స్వర్ణకార సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కొండపర్తి బాలా చారిలు ఘన స్వాగతం పలికారు. 11 రోజులు శివ సమాధిలో ఉండి ఈనెల 5వ తేదీన బయటకు వచ్చిన స్వామిజి కొడంగల్ నుండి ఆలేరు మండల్ కోలన్నపాక శివాలయాన్ని దర్శించుకుని పూజా కార్యక్రమం నిర్వహించడానికి తన భక్త బృందంతో పాదయాత్ర చేపట్టారు. స్వామీజి వారి భక్త బృందానికి పగిడిపల్లి ఆంజనేయస్వామి ఆలయంలో స్వాగతం పలికి బాలాజీ దంపతులు స్వామీజికి పూలమాల వేసి శాలువా కప్పి పండ్లు అందజేశారు. అనంతరం డాల్ఫిన్ హోటల్ వద్ద బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి స్వామి



ధర్మసంస్థాపన కోసం చేపట్టిన పాదయాత్ర సమాజానికి మేలు చేస్తుంది అని అభిప్రాయపడ్డారు. స్వామీజి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్, స్వర్ణకార సంఘ జిల్లా ముఖ్య సలహాదారులు సొల్లేటి గోవర్ధనా చారి, స్వర్ణకార సంఘ జిల్లా కోశాధికారి తంగేళ్లపల్లి గిరిధరాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు డిసెంబర్ 5 వరకు అమల్లో ఉంటాయి -ఆర్డిఓ అమరేందర్

**భువనగిరి ప్రభాతవార్త:**

ఎన్నికల సంఘం విధించిన ప్రవర్తనా నియమావళి వచ్చే డిసెంబర్ 5వ తేదీ వరకు అమలులో ఉంటుందని భువనగిరి నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి అమరేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సమయంలో నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు ఏమైనా ఉన్నట్లయితే రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో తెలియజేయాలన్నారు. భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08685298904 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన పేర్కొన్నారు.




# మృతుడి కుటుంబానికి ఆర్థికసహాయం

**మోత్కూరు ప్రభాతవార్త:**



మోత్కూరు మండలం పాలడుగు గ్రామానికి చెందిన డా. పోతులూరి వీరచారి దశదిన కర్మకు హాజరై చిత్రపటానికి పూలమాల వారి కటుంబ సభ్యులను పరామర్శించి రూ.4వేలు ఆర్థిక సహాయంను తెలంగాణ ఉద్యమకారులు ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజ్ అందజేశారు.

# అత్యంత భక్తి, శ్రద్దలతో ఘనంగా దీపావళి, లక్ష్మీ పూజలు

**రాజాపేట ప్రభాతవార్త:**

దీపావళి పర్వదినం లక్ష్మి పూజలు కార్యక్రమాలను ఆది వారం రాజాపేట మండలంలో అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. వేకువ జామున తలంటు స్నానాలు చేసి కొత్త బట్టలు ధరించి ప్రత్యేక పూజలు చేశారు. మంగళహారతులు సమర్పించారు. సాయంత్రం వర్తక వ్యాపారేఉలు పలువురు లక్ష్మీ పూజలను జరుపుకున్నారు. కార్యక్రమాల విశేషాన్ని బ్రాహ్మణోత్తములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు.



# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

రహీంఖాన్ పేట గ్రామానికి చెందిన తాళ్లపెల్లి వెంకటమ్మ అకాల మరణం చెందినందుకు కేహెచ్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ బీఆర్ఎస్ నేత కొప్పుల హరిదీప్ రెడ్డి వారి కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో సుధాగాని లింగయ్య, మల్లెల పర్వతాలు, దుంప యాదగిరి, కర్రే ఐలయ్య, బండి నరష్, దుంప పరుశరాములు, తాళ్లపల్లి యాదయ్య, బూడిద మహేష్, కర్రె మల్లయ్య, గుండా సోమకోటయ్య, గుండా కోటిలింగం తదితరులు వారి కుటుంబానికి అందజేశారు.



# ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:**

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మండలంలోని పొలిటికల్ మొరిపిరాల ఆత్మకూరు గ్రామంలో పోలీసులు, ఆర్మీ ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నపేట సిఐ మోతిరాం మా ట్లాడుతూ.. ఎన్నికలను శాతీయ ుత వాతావరణంలో నిర్వ హించ డానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్ఐ బి.నాగరాజు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆనందోత్సవాలతో దీపావళి సంబరాలు

### దీపాల శోభను సంతరించుకున్న ఊరువాడ
### బాణాసంచా కాల్చిన పిల్లలు, పెద్దలు

**ప్రభాతవార్త సూర్యాపేట:** దీపావళీ పర్వదిన వేడుకలను ప్రజలు ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఊరు, వాడ సంబరాలు అంబరాన్ని అంటాయి. ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. పిల్లలు, పెద్దలు బాణాసంచాలు కాల్చి ఆనందోత్సవాలతో దీపావళీ వేడుకలను జరుపుకున్నారు. గ్రామాల్లోని వీధులన్ని దీపావళీ శోభను సంతరించుకున్నాయి. ప్రమిదల్లో వత్తులు వేసి నూనె పోసి దీపాలను వెలిగించి వీధుల్లో బాణాసంచాలను కాల్చారు. సాంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా పండుగను జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం ఈ పండుగ చతర్ధశి, అమవ్యాస రోజున వస్తాయి. దీపాల వరుసనే దీపావళీ అని అంటారు. హిందు సాంప్రదాయం ప్రకారం దీపానికి ఎంతో ప్రాధాన్యత ఉంది. దీపావళీ పండుగ రోజు అమవ్యాస చీకటిని తరిమివేసి ప్రశాంతమైన వెలుగును ప్రసాదిస్తుంది. దీపావళీ పండుగ అనగానే శ్రీకృష్ణుడు, సత్యభామ గుర్తుకు వస్తారు. శ్రీకృష్ణుడు సత్యభామల చేత నరకాసురుడు సంహరించబడ్డాడు. నరకాసురుని నుండి ఎంతోమంది విముక్తులైన నేపథ్యంలో దీపావళీని ఆనందోత్సవాలతో జరుపుకుంటారు. అంతేకాకుండా లంకలో రావణాసురుడిని సంహరించిన రాముడు సీతతో కలిసి అయోధ్యకు వచ్చినప్పుడు కూడా ఆనందోత్సవాలతో ప్రజలు దీపావళీ పండుగను జరుపుకున్నారని పురాణాలు, ఇతిహాసాలు పేర్కొంటున్నాయి. మహాలక్ష్మిని కూడా పూజిస్తారు. మహాలక్షి ్మ అమవ్యాస రోజున జన్మించడంతో చీకటిపోయి వెలుగు ప్రసాదించబడిందని చెప్పుతుంటారు. అమవ్యాస రోజు లక్షి ్మ పూజలు మొదలై లక్ష్మిదేవి దీపానికి ప్రతీకగా నిలిచిందని పేర్కొంటారు. నరకాసురుడు సంహరించడంతో బాణాసంచాలు కాల్చుతారు. బాధలు అన్ని



తొలగిపోవడంతో అందుకు నిదర్శనంగా ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో బాణాసంచాలు కాల్చారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా టపాసుల మోత మ్రోగింది. పిల్లలు, పెద్దలు వీధుల్లో టపాసులు పేల్చుతూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ ఏడాది బాణాసంచాల ధరలు పెరిగనప్పటికి వెనుకాడకుండా కొనుగోలు చేసుకుని బాణాసంచాలు కాల్చారు. రాష్ట్ర మంత్రి గుంటకండ్ల జగదీశ్వర్‌రెడ్డి దీపావళీ వేడుకల్లో పాల్గొన్నారు. తుంగతుర్తి నియోజకవర్గం నాగారంలో కుటుంబ సభ్యులతో కలిసి బాణాసంచా కాల్చి దీపావళీ సంబరాలు జరుపుకున్నారు. ప్రజలకు దీపావళీ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి దీపావళీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని మంత్రి పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా దీపావళీ పండుగ సంబరాలు అంబరాన్ని అంటాయి.

# సాగర్ హెచ్‌పి పెట్రోల్ బంకులో ఘరానా మోసాలు



### పట్టించుకోని అధికారులు

**నాగార్జునసాగర్, నవంబర్ 13, ప్రభాతవార్త:** నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ ఆదిత్య ఫిల్లింగ్ స్టేషన్ హెచ్‌పి పెట్రోల్ బంకులో వర్కర్లు చేతివాటాన్ని ప్రదర్శిస్తూ వినియోగదారులను మోసం చేస్తున్న సంఘటనలు పలుమార్లు వెలుగుల్లోకి వస్తూనే ఉన్నాయి. సోమవారం ఉదయం డ్యాం భద్రతా సిబ్బంది ఎస్‌పిఎఫ్ ఆర్ఐ భాస్కర్ రెడ్డి 650 రూపాయలకు పెట్రోల్ కొట్టమని కోరగా అందులో పనిచేసే ఇద్దరు ఒకరు వ్యక్తితో మాట్లాడుతుండగా మరొకరు పెట్రోల్‌ని కొట్టరాని తెలిపారు. బిల్ ఇవ్వమని కోరగా 652 రూపాయలకు బిల్ ఇవ్వటం జరిగింది. బిల్‌పై అనుమానం రావడంతో వర్కర్లను నిలదీయగా చూసుకోకుండా పాత రీడింగ్ పైన కొట్టామని చెప్పి తిరిగి మరల అధనంగా రూపాయలకు పెట్రోల్ కొట్టారని ఆయన తెలిపారు. ఇదే తరహాలో తరచుగా పెట్రోల్ బంకులో వర్కర్లు మోసాలకు పాల్పడు తున్నారు. గతంలో పలువురు వినియోగదారులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈవిషయంపై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేస్తామని డ్యామ్ ఎస్‌పిఎఫ్‌ఆర్ఐ భాస్కర్‌రెడ్డి తెలిపారు. ఈపెట్రోల్ బంక్‌లో వాహన దారులు పెట్రోల్ పోసుకొని ఒక కిలోమీటర్ దూరం వెళ్ళగానే వాహ నాలు ఆగిపోతున్నాయి. ఎందుకు ఇలా జరిగిందో అని వాహనదారులు మోకానిక్ దగ్గరకు తీసుకెళ్ళగా పెట్రోల్ నీరు కలిసిందని వారు చెప్పడంతో అంతా షాక్ అయ్యారు. ఈపెట్రోలనబంక్‌లో వాహనాలు ఫ్యూయల్ మెషిన్ కు దగ్గరగా ఉండేటట్లు ఏర్పాటు చేశారు. అలా ఉండటం వలన ఆ పైపులు వంగిపో తాయి. దీని వల్ల కొంత ఫ్యూయల్ ఆ పైపుల్లోనే ఆగిపోతుం ది. దీంతో మనకు రావాల్సిన ఫ్యూయల్ రాదు. అప్పుడు వాటిలో ఫ్యూయల్ ఆగేందుకు అవకాశం ఉండదు. ఈ రకంగా కూడా కొంత మోసానికి గురి చేస్తున్నారు. ఈ హెచ్‌పి పెట్రోల్ ఫిల్లింగ్ స్టేషన్‌లో జరుగుతున్న మోసాలను తూనికలు, కొలతల అధికారులు తనిఖీలు నిర్వహించి ఇలాంటివి పునరా వృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.



e-fuel station
ADITYA FILLING STATION
VIJAYAPURI NORTH
NAGARJUNA SAGAR
NALGONDA
9494967445
- Original -

| | |
|---|---|
| Trx. ID | : 3111313933 |
| Receipt ID | : 111313933 |
| Trx. Date | : 13/11/2023 |
| Trx. Time | : 06:37:01 |
| Trx. Type | : Cash |
| Pump No. | : 6 |
| Nozzle No. | : 1 |
| Product | : MS |
| Quantity | : 5.94 Ltr |
| Price | : ₹ 109.91 |
| Total Sale | : ₹ 652.86 |

# ఎన్నికల మోడల్ కోడ్ ఉల్లంఘనలు ఉంటే ఫిర్యాదు చేయండి: కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్

**ప్రభాతవార్త ప్రతినిధి నల్లగొండ:**

సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎని ్నకల మోడల్ కోడ్ ఉల్లంఘనలు ఫిర్యాదులు ఉంటే భారత ఎన్నికల సంఘం నియమించిన కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, పోలీస్ పరిశీలకులకు తెలుపవచ్చని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్ తెలిపారు. కేంద్ర ఎన్నికల సాదారణ పరిశీలకులు: దేవరకొండ, నాగార్జునసాగర్ నియోజకవర్గాలకు సంబందించి సాధారణ పరిశీలకులు ఆర్.కన్నన్, ఐఏస్ 8712200653 (విజయ్ విహార్ అతిథి గృహం, నాగార్జునసాగర్), మిర్యాలగూడ, నల్లగొండ నియోజకవర్గాలకు సంబందించి సాధారణ పరిశీలకులు అవినాష్ చంపావత్ ఐఏఎస్ నెంబర్ 8143550654 (విజయ్ విహార్ అతిథి గృహం, నాగార్జునసాగర్), మునుగోడు, నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి సాధారణ పరిశీలకులు కె.బాలసుబ్రహ్మణ్యం, ఐఏస్ నెంబర్ 8143880655కు (కిమ్స్ అతిథి గృహం, నార్కట్‌పల్లి ) నేరుగా గాని, ఫోన్‌లోగాని తెలుపవచ్చని తెలిపారు. వ్యయ పరిశీలకులు: దేవరకొండ, మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి వ్యయ పరిశీలకులు సతీష్‌గురుమూర్తి, ఐఆర్ఎస్ 8143880650, ఆర్అండ్‌బి అతిథి గృహం, దేవరకొండ, నాగార్జునసాగర్, మిర్యాలగూడకు డిఎం.నిమ్జే, ఐఆర్ఎస్, నెంబర్ 8977054651, హెచ్ఎండబ్ల్యూఎస్ అతిథిగృహం, రంగారెడ్డిగూడెం, గుడిపల్లి మండలం, నల్లగొండ నకిరేకల్ అసెంబ్లీ నియోజకవర్గంలకు సంబందించి, సంతోష్‌కుమార్ ఐఆర్ఎస్ నెంబర్ 8712180652 ఫారెస్టు గెస్ట్‌హౌజ్, బిటిఎస్ నల్లగొండకు ఎన్నికల వ్యయం సంబందించి ఫిర్యాదులు చేయవచ్చని తెలిపారు. పోలీస్ పరిశీలకులు: నల్లగొండ, మునుగోడు, నకిరేకల్ నియోజకవర్గాలకు సంబందించి పోలీస్ పరిశీలకులు విజయ్‌సింగ్ మీనా, ఐపిఎస్ నెంబర్ 8143880657 పోలీస్ గెస్ట్‌హౌజ్, నల్లగొండ. దేవరకొండ, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబందించి వినీత్ ఖన్నా ఐపిఎస్, 8143780656నెంబర్‌కు విజయ్ విహార్ అతిథి గృహం, నాగార్జునసాగర్‌కు ఫిర్యాదులు తెలపవచ్చని ఆయన పేర్కొన్నారు.

# చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉండాలి

### పోలీస్ అబ్జర్వర్ విపుల కుమార్



**భువనగిరి ప్రభాతవార్త:** చెక్ పోస్టుల వద్ద నిరంతర నిఘా ఉండాలని పోలీసు అబ్జర్వర్ విపుల్ కుమార్ నిఘా టీములకు సూచించారు. సోమవారం ఆయన కలెక్టరేటులో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ పని తీరును పరిశీలించారు. నిఘా పటిష్టంగా అమలు చేయాలని, నగదు, మద్యం అక్రమ రవాణా పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. అనంతరం కంట్రోల్ రూములో సి-విజిల్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కరరావు ఉన్నారు.

# సోషల్ మీడియా నందు అనుచిత వ్యాఖ్యలు, అనుచిత పోస్టింగ్‌లు చేసిన వారిపై కేసులు

### ఎస్పీ రాహుల్‌హెగ్డే



**సూర్యాపేటక్రైం, నవంబర్ 13, ప్రభాతవార్త:** అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సందర్భంగా జిల్లాలో ఎన్నికల నియమావళి జిల్లా యంత్రాంగం పటిష్టంగా అమలు చేయడం జరుగుతుంది. సోషల్ మీడియా సైట్లపై ప్రత్యేక నిఘా ఉంచాం, జిల్లా ఎన్నికల అధికారి, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోషల్ మీడియా మానిటరింగ్ సెంటర్‌లు ఏర్పాటు చేసి పర్యవేక్షణ చేస్తున్నాము అని ఎస్పీ రాహుల్‌హెగ్డే తెలిపారు. ఈ క్రమంలో వాట్సప్ గ్రూప్‌ల నందు రాజకీయ నాయకులు, రాజకీయ పార్టీలను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు, అనుచిత పోటోలు పెట్టినందుకు గాను సంబంధిత బాదితుల పిర్యాదు మేరకు సూర్యాపేట పట్టణ పీఎస్ నందు ఒక కేసు, కాంటేస్టింగ్ అభ్యర్థులను కించపరిచేలా ఇతరులను రెచ్చగొట్టెలా స్టేటల్‌లో పోటోలు పెట్టినందుకు బాదితుల పిర్యాదు మేరకు మునగాల పీఎస్ నందు మరో కేసులు నమోదు చేయడం జరిగిందని వెల్లడించారు. రెండు కేసులో మొబైల్ పోన్స్, ల్యాప్‌టాప్స్ సీజ్ చేయడం జరిగిందని, అలాగే వాట్సప్ అడ్మిన్‌పై కూడా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు.

# ఎన్నికల విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

### నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలి



**భువనగిరి ప్రభాతవార్త:** ఎన్నికల విధులలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే అధికారులకు సూచించారు. సోమవారం ఆయన ఆలేరు నియోజకవర్గ సంబంధించి వాసాలమర్రి, భువనగిరి నియోజకవర్గం సంబంధించి గూడూరు అంతర్ జిల్లా చెక్ పోస్టులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టరు కార్యాలయంలోని ఫ్లయింగ్ స్క్వాడ్ టీము, వీడియో సర్వైవల్ టీమ్, స్టాటిస్టికల్ సర్వైవల్ టీముల కంట్రోల్ రూమును సందర్శించి టీముల పనితీరును పరిశీలించారు. కంట్రోల్ రూము, ఎంసిఎంసి సెంటర్ సందర్శించి ఎన్నికల నిర్వహణ, 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఎపిక్ కార్డు దారులకు సమాచారం, ఫిర్యాదుల పరిష్కారం, సి-విజిల్ ద్వారా వస్తున్న ఫిర్యాదులను, రికార్డులను పరిశీలించారు. వచ్చిన ప్రతి ఫిర్యాదు పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.